# <u>పత్రికా ప్రకటన</u>

తేది:18.01.2023

ద్రావిడ విశ్వవిద్యాలయంలో నందమూరి తారకరామారావు గారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. బుధవారం వర్సిటీలోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్.టి.ఆర్. గారి నట జీవితంలో ఎందరికో మార్గదర్శకులుగా నిలిచారన్నారు. సినీ రంగంలో ఆయన తన నట విశ్వరూపంతో ప్రపంచంలోని తెలుగు ప్రజలందరికీ చాలా గొప్ప ఉత్తేజాన్ని తీసుకొచ్చారని అన్నారు. తన నట జీవితం తరువాత రాజకీయరంగ ప్రవేశం చేసి ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టి బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలవడంతో పాటు రాజకీయంగా ఎన్నో సంస్కరణలు చేపట్టారని అన్నారు. కుప్పంలో ద్రావిడ విశ్వవిద్యాలయం, తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లాంటి ఎన్నో గొప్ప వాటిని స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మనందరికీ జీవనాధరం కల్పించిన ఆయన్ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అనంతరం వర్సిటీ సిబ్బంది ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్భంగా రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**






LLUVAR BHAVAN


LLUVAR BHAVAN



